MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం18-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు

- ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బంద్‌లో పాల్గొననున్న అన్ని రాజకీయ, ప్రజాసంఘాల నేతలు
- నేటి బంద్‌కు బీఆర్ఎస్‌తోపాటు అన్ని రాజకీయ పక్షాల సహకారం
- బంద్‌కు ప్రచారం కల్పిస్తూ బైక్ ర్యాలీలు
- బంద్‌కు సహకరించాలంటూ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నిర్వాహకులకు విజ్ఞప్తి
- నేడు స్వచ్ఛందంగా మూసివేతకు ప్రైవేటు సంస్థల నిర్ణయం
- ముందే సెలవు ప్రకటించిన ప్రైవేటు విద్యాసంస్థలు
- స్తంభించనున్న వాణిజ్య,వ్యాపార కార్యకలాపాలు
- ప్రధాన రహదారులపై నిలిచిపోనున్న రాకపోకలు

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** బీసీలకు 42శాతం రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా అమలు చేసి తీరాల్సిందేనంటూ బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సంపూర్ణ బంద్‌కు సర్వం సిద్ధమైం ది. బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపునకు రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలతోపాటు ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. దీంతో తెల్లవారుజాము నుం చే బంద్ చేసేందుకు బీసీ సంఘాల నేతలు సన్నద్ధమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాం గ్రెస్ సర్కార్ ఇచ్చిన జీవోపై హైకోర్టు ఈనెల 9వ తేదీన స్టే విధించిన విష యం తెలిసిందే. దీంతో చట్టబద్ధంగా కాకుండా

2లో

# నిమ్స్‌లో వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి



ఖైరతాబాద్,::నిమ్స్ దవాఖానలో అనస్థీషియా టెక్నీషియన్ అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా కుల్చారం మండలం తుమ్మలపల్లి తండాకు చెందిన రమావత్ లక్ష్మణ్, అనసూయ దంపతుల మూడో సంతానం నితిన్(22)నిమ్స్ వైద్య కళాశాలలో బీఎస్సీ అనస్థీషియా టెక్నీషియన్ కోర్సులో శిక్షణ తీసుకుంటున్నాడు. ప్రస్తుతం బోరబండలో హాస్టల్‌లో ఉంటూ దవాఖానలోనే ఇంటర్న్‌షిప్ చేస్తున్నాడు. గురువారం రాత్రి నిమ్స్ న్యూరో సర్జరీ విభాగంలో అత్యవసర శస్త్ర చికిత్స ఉండటంతో విధులకు వచ్చాడు. అనంతరం పై గదిలో విశ్రాంతి కోసం వెళ్లాడు. ఉదయం చూసే సరికి విగతజీవిగా కనిపించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మైనర్లతో డ్రగ్స్ స్మగ్లింగ్.. ఒకరి అరెస్టు

**రూ.1.15 కోట్ల విలువైన హాష్ ఆయిల్ పట్టుకున్న రాచకొండ పోలీస్**




**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** డ్రగ్ స్మగ్లింగ్‌లో అంతర్రాష్ట్ర ముఠాలు రోజుకో కొత్త పంథాను ఎంచుకుంటున్నాయి. తాజాగా మైనర్లతో డ్రగ్స్ స్మగ్లింగ్ చేయిస్తున్న విషయాన్ని రాచకొండ పోలీసులు వెలుగులోకి తెచ్చారు. ఏపీకి చెందిన ఓ మైనర్ రూ.1.15 కోట్ల విలువైన 5.1 కిలోల హాష్ ఆయిల్‌ను విక్రయించేందుకు యత్నిస్తుండగా మల్కాజిగిరి ఎస్ఓటీ, ఘట్‌కేసర్ పోలీసులు పట్టుకున్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు నేరెడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మైనర్ బాలుడు జి.మాడ్గులోని ఏపీఆర్ స్కూల్‌లో 6వ తరగతి మధ్యలోనే ఆపేశాడు. చదువు ఇష్టం లేకపోడంతో వ్యవసాయదారులైన తల్లిదండ్రులకు సాయం చేస్తూ ..అప్పుడప్పుడు కూలీ పనులకు వెళ్తుండేవాడు. ఈ క్రమంలోనే ఒడిశా, చిత్రకొండకు చెందిన దెబేంద్ర జోద్య అలియాస్ శ్రీనుతో పరిచయం ఏర్పడింది. ఇద్దరు కలిసి హైదరాబాద్‌కు గంజాయి, హాష్ ఆయిల్ సరఫరా చేయాలని నిర్ణయించుకున్నారు. దెబేంద్ర జోద్య 51 కిలోల హాష్ ఆయిల్‌ను సేకరించి మైనర్‌కు అప్పగించాడు. హైదరాబాద్‌కు వెళ్లి శివారు ప్రాంతాల్లో కొనుగోలు చేసే వారికి ఇచ్చి రావాలంటూ సూచించాడు. దీంతో 15వ తేదీన హాష్ ఆయిల్ తీసుకొని హైదరాబాద్‌కు ట్రైన్‌లో బయలుదేరాడు. శుక్రవారం ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్‌లో దిగి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నాడు. అనుమానం వచ్చిన మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు బాలుడిని ఆపి బ్యాగ్‌ను తనిఖీ చేయగా.. హాష్ ఆయిల్ బయటపడింది. అదుపులోకి తీసుకొని ఆరా తీయగా.. తనకు దెబేంద్ర జోద్య అందించాడని తెలిపాడు.



# కోదాడలో రూ.60 లక్షల గంజాయి పట్టివేత

**నిందితులతో పాటు గంజాయి ప్యాకెట్లను ప్రదర్శిస్తున్న ఎస్పీ నర్సింహ**

**సూర్యాపేట (క్రైమ్ మిర్రర్):** గంజాయిని రవాణా చేస్తున్న ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితులను సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.60లక్షల విలువైన 120 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ నర్సింహ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. సెప్టెంబరు 23వ తేదీన కోదాడ పరిధిలోని హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారి వెంబడి సుమారు 110 కిలోల గంజాయిని గుర్తుతెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లారు. వాటిని పోలీసులు స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మూడు ప్రత్యేక బృందాలు సాంకేతిక ఆధారాలు, సీసీ పుటేజీలు, నమ్మదగిన సమాచారం మేరకు దర్యాప్తు చేపట్టాయి. ఈ నెల 6వ తేదీన జాతీయరహదారిపై కట్టకొమ్ముగూడెం ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న కారును వెంబడించి పట్టుకున్నారు. అందులోని హైదరాబాద్‌కు చెందిన కణం రమేష్ వద్ద నుంచి 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రమేషను విచారించగా ఆంధ్రప్రదేశ రాష్ట్రంలోని విజయనగరం జిల్లా సీతారాంపురం గ్రామానికి చెందిన చాపల అశోక్, చాపల ఎరుకమ్మతో కలిసి సెప్టెంబరులో కోదాడ పరిధిలో 110 కిలోల గంజాయిని వదిలేసి వెళ్లినట్లు అంగీకరించాడు. దీంతో వారిని కూడా అదుపులోకి తీసుకుని రూ.60లక్షల విలువైన 120 కిలోల గంజాయిని, 8 సెల్‌ఫోన్లను, ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ నర్సింహ తెలిపారు. ఈ సందర్భంగా కోదాడ పోలీస్ సిబ్బందిని అభినందించారు. సమావేశంలో కోదాడ సీఐ శివశంకర్, సీసీఎస్ ఎస్ఐ హరికృష్ణ, కోదాడ పట్టణ ఎస్ఐ హనుమానాయక్, హెడ్ కానిస్టేబుళ్లు బాల్తు శ్రీనివాస్, ఎన.ఎల్లారెడ్డి, జి.సతీష్, ఎం.వెంకటేశ్వర్లు, కే రాంబాబు, ఫరీద్, సూర్యాపేట పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలా కన్న మహాదానం అన్నదానం

షాద్ నగర్ మున్సిపాలిటీ 7 వ వార్డు కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు, కాలనీవాసుల గుండెచప్పుడు, ఎల్లవేళలా సేవగుణం లో ముందుండే అభినవ నాయకుడు రాబోయే కాలం లో రాజకీయం లో కీలక పాత్ర ను పోషించె రాజకీయ చతురుడు మంచిరేవుల అశోక్ అనురాధ దంపతుల ముద్దుల కుమారుడు మంచిరేవుల జశ్వంత్ జన్మదినం సందర్బంగా షాద్ నగర్ లయన్స్ క్లబ్ అఫ్ స్టార్ అధ్యర్యంలో కిషన్ నగర్ రోడ్ లో గల వేదాశ్రమం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వేదపండితులు బర్త్డే బాయ్ జశ్వంత్ ను దీర్ఘయుశ్ మాన్ భవ అంటూ ఆశీస్సులు అందజేశారు. ఈ అన్నదాన కార్యక్రమం లో నారాయణ, రమేష్, రాంచందర్, రంగయ్య సెట్, వంశీకృష్ణ, గిరిబాబు, రోమియో రమేష్, జగన్, ప్రవీణ్, మహేందర్, కార్తీక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు

కాంగ్రెస్ సర్కార్ కంటి తుడుపు చర్యగా ఇచ్చిన జీవోపై ఆది నుంచి అనుమానాలే ఉన్నాయి. చట్ట సవరణ జరగకుండా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అనుమానమే. అయినా కాంగ్రెస్ సర్కార్ జీవోతో చేతులు దులుపుకునేలా వ్యవహరించడంతో బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో హైకోర్టు స్టేకు నిరసనగా శనివారం రాష్ట్ర వ్యాప్త బంద్‌కు బీసీ సం ఘాలు పిలుపునిచ్చాయి. దీనికి అన్ని ప్రధాన రాజకీయ పార్టీలతోపాటు విద్యార్థి, ప్రజాసంఘాల నేతలు సంపూర్ణ మద్దతు ప్రకటించి ప్రచారం చేస్తున్నాయి.

**నాలుగైదు రోజులుగా ప్రచారం**

బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం బంద్‌కు నాలుగైదు రోజులుగా సన్నాహాలు జరిగాయి. బీసీ సంఘాల ఆధ్వర్యం లో బీఆర్ఎస్‌తో పాటు అన్ని రాజకీయ పార్టీ ల ముఖ్యనేతలు కలిసి స్వయంగా మద్దతు తెలిపాలని కోరారు. దీంతో అన్ని రాజకీయ పార్టీలు తమ మద్దతు ప్రకటించడమే కాకుం డా తాము స్వయంగా పాల్గొంటామని ముం దుకు వచ్చాయి. దీంతో తలపెట్టిన బంద్‌కు ఇటీవల కాలంలో ఎన్నడూ లేనంత ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపు అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు బంద్‌లో పాల్గొననుండడంతో బంద్ కూడా విజయవంతం కానుంది. ఇప్పటికే నిర్వాహకులు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు వ్యాపార వాణిజ్య సంస్థల నిర్వాహకులను కలిసి బం ద్‌కు మద్దతు ప్రకటించాలని కోరారు. దీంతోపాటు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లు, వాణిజ్య సముదాయాలను, షాపింగ్ కాంప్లెక్స్ నిర్వాహకులకు సైతం బంద్ సందర్భంగా స్వచ్ఛందంగా మూసివేయాలని విజ్ఞప్తి చేశారు. దీం తోపాటు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలను విద్యార్థి సంఘా ల ఆధ్వర్యంలో విజప్తి చేయగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముందుగానే విద్యాసంస్థల యాజమాన్యాలు స్వచ్ఛంద బంద్‌కు ముందుకొచ్చి సెలవు ప్రకటించాయి. దీంతో శనివారం అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు మూ తపడనున్నాయి. ఇక ప్రభుత్వ విద్యాసంస్థలు, కార్యాలయాల్లోనూ కార్యాకలాపాలు స్థంభించనున్నాయి. వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు సైతం విధుల బహిష్కరణకు ముందుకు వ స్తున్నారు. దీంతో ప్రభుత్వ సంస్థలు తెరుచుకున్నా%ూ% పనులేవీ అయ్యే పరిస్థితి లేదు. ఇక సమయంలో అన్ని ప్రధాన రహదారులపై రాకపోకలను సైతం స్థంభింపచేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. దీంతో రోడ్లపైన బైఠాయించి వాహనాలను అడ్డుకునే అవకాశాలు ఉన్నా యి. అందువల్ల మధ్యాహ్నం తర్వాతనే ఎవరైనా సరే ప్రయాణాలు పెట్టుకుంటే మంచిదని సూచిస్తున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు మద్దతుగా ప్రజలంతా తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి సహకరించాలని ఈ సందర్భంగా బీసీ సంఘాల జేఏసీ నేతలు విజ్ఞప్తి చేశారు. బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆది నుంచి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వవైఖరిని ఎండగడుతూనే ఉంది. చట్టబద్ధంగా బీసీ రిజర్వేషన్ల కోసం కేంర ద ప్రభుత్వంపై పోరాటం చేయకుండా రాష్ట్ర పరిధిలో తూతూమంత్రంగా జీవో పేరుతో ఆర్డినెన్స్ పేరుతో చేస్తున్న డ్రాపై బీఆర్ఎస్ ఎప్పటికప్పుడూ ప్రజలను అప్రమత్తం చేస్తూ వస్తుంది. చట్టసవరణ జరగకుండా జీవో ద్వారా ఎన్నికల షెడ్యూల్ ఇచ్చినప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వ మోసంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బీఆర్ఎస్ అనుమానం వ్యక్తం చేసినట్లుగానే హైకోర్టులో సైతం 42శాతం బీసీ రిజర్వేషన్లపై స్టే విధించింది. దీంతో మళ్లీ కథ మొదటికి వచ్చినైట్లెంది. దీంతో బీసీ సంఘాలు తలపెట్టిన బంద్‌కు మద్దతు ప్రకటిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టేందుకు రంగంలోకి దిగింది. బంద్‌లో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలంతా పాల్గొనాలని పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్, రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. నేటి బంద్‌ను జయప్రదం చేయాలంటూ శు క్రవారం సాయంత్రం ఉమ్మడి జిల్లా అం తటా ప్రధాన పట్టణాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీల్లో బీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్, బిజేపీ, సీపీఎం, సీపీఐ తదితర ప్రధాన రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాల నేతలు సైతం పాల్గొన్నారు. నల్లగొండలోని ఎన్జీ కాలేజీ మైదానం నుంచి బంద్ సక్సెస్ కోసం మొదలైన సన్నాహక ర్యాలీ హైదరాబాద్ రోడ్డు, శివాజీనగర్, రామగిరి, క్లాక్‌టవర్, ప్రకాశం బజార్, అంబేద్కర్ విగ్రహం మీదు గా దేవరకొండ రోడ్డు వరకు సాగింది. బం ద్‌కు అన్ని వర్గాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయని, ప్రజలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా బీసీ సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు.

# నిజమైన బాధితులకు పోలీసులు అండగా ఉంటారు

**పోష్, ఐసీసీపై అవగాహన కార్యక్రమంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు**




పనిచేసే చోట లైంగిక వేధింపుల నివారణ, అంతర్గత ఫిర్యాదుల కమిటీపై రాచకొండ పోలీస్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాచకొండ సీపీ, సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్ సుధీర్‌బాబు మాట్లాడుతూ.. మహిళలపై వివక్షను నిరోధించడం, బాధిత మహిళలు నాయకత్వం వహించడానికి సాధికారిత కల్పించడం, సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడానికి అవసరమైన చర్యల ప్రాముఖ్యత గూర్చి వివరించారు. %నిజమైన బాధితులకు పోలీసుల మద్దతు ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. మహిళల భద్రతా విభాగం డీసీపీ ఉషా విశ్వనాథ్ మాట్లాడుతూ.. మహిళల భద్రతలో షీ బృందాలతో సహా మహిళా భద్రతా విభాగం బాధితులకు అండగా ఉంటుందన్నారు. మేడ్చల్‌లోని సఖీ వన్ స్టాప్ సెంటర్ ప్రతినిధి సాక్షి మాట్లాడుతూ.. ప్రివెన్షన్ ఆఫ్ సెక్యువల్ హరాస్‌మెంట్(పోష్) అండ్ ఇంటర్నరల్ క్లైంప్లైంట్స్ కమిటీ(ఐసీసీ) నియమనిబంధనల గూర్చి వివరించారు. ఈ సమావేశంలో ఉమెన్ ఫోరం జాయింట్ సెక్రటరీ డాక్టర్ రాధికనాత్, ఆర్‌కేఎస్సీ చీఫ్ కోఅర్డినేటర్ సావిత్రి తదితరులు హాజరయ్యారు.

# పెన్షనర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం TSGREA రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల సుబ్బయ్య డిమాండ్ చేశారు. ఖమ్మం నగర రెండవ పట్టణ రోటరీ నగర్ పెన్షనర్ల సమావేశము అధ్యక్షులు పి బసవరావు అధ్యక్షతన జరిగిన నగర కౌన్సిల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ పెన్షనర్లు వివిధ సమస్యలపై ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల సబ్ ట్రెజరీ కార్యాలయంలో వెళ్లాలంటే ఎంతో ఇబ్బందికరంగా ఉన్నదని ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయం లేదా పాత మున్సిపల్ కార్యాలయంలోనికి మార్చాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. ఈ కౌన్సిల్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య జిల్లా కార్యదర్శి తాళ్లూరు వేణు పాల్గొన్నారు అనంతరం ఖమ్మం నగర రోటరీ నగర్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి బసవరావు. ప్రధాన కార్యదర్శిగా ఉప్పుగండ్ల వెంకటేశ్వరరావు. ఆర్థిక కార్యదర్శిగా కె భాస్కర్ రెడ్డి. సహాధ్యక్షులుగా వీజీకే మూర్తి. ఉపాధ్యక్షులుగా వి మోహన్దాస్. వై జులియమ్మ. సహాయ కార్యదర్శిగా జై గురవయ్య. ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సిహెచ్ సత్యనారాయణ. ప్రచార కార్యదర్శిగా దొడ్డ కృష్ణారావు. జిల్లా కౌన్సిలర్స్ గా ఎన్ వెంకటపతి రాజు. కే వెంకటాచార్యులు. బి బుజ్జి బాబులను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఎన్నికల అధికారిగా రాయల వెంకటనారాయణ. పరిశీలకులుగా ఎస్ పూర్ణచంద్రరావు వ్యవహరించారు. ఈ సమావేశంలో సీనియర్ సంఘ నాయకులు సత్యనారాయణ సి బాబురావు జహీరుద్దీన్. వాసిరెడ్డి శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు. పి బసవరావు. ఉప్పు గండ్ల వెంకటేశ్వరావు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. ఖమ్మం నగరం.

## బీసీల రాష్ట్ర బంద్ కు తెలంగాణ దూదేకుల సంఘం సంపూర్ణ మద్దతు

**దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సాహెబ్**



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** బీసీల రాష్ట్ర బంద్ కు తెలంగాణ దూదేకుల సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సాహెబ్ ప్రకటించారు. నిన్న ఖమ్మం జిల్లా కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ లతీఫ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నూరు బాషా దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ మాట్లాడుతూ బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లుగా వారు తెలియజేశారు.

**ఫకీర్ సాహెబ్ వర్ధంతి సందర్భంగా అన్నదానం**

తెలంగాణ దూదేకుల సంఘం వ్యవస్థాపకులు షేక్ ఫకీర్ సాహెబ్ వర్ధంతి సందర్భంగా ఇల్లందు రోడ్డులో గల మదర్ తెరిసా మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫకీర్ సాహెబ్ దూదేకుల సంఘ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ రాష్ట్ర నాయకులు తుటికుంట్ల హుస్సేన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలపురం మీరా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ అన్వర్ పాషా జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ సిద్దిక్ షేక్ సిద్దు ఖమ్మం నగర నాయకులు శేఖర్ రంజాన్ గోపాలపురం మధిర నియోజకవర్గ షేక్ ఖుదా పీర్ కామేపల్లి మండలం బిక్కన్ సాహెబ్ వైరా మండలం నుండి షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి


- **వ్యాపార రంగాలలో యువత ముందుండాలి.**
- **టిపిసిసి డెలిగేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి.**



**కోదాడ అక్టోబర్ 17 క్రైమ్ మిర్రర్:** కోదాడ, : యువత స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెంది వ్యాపార రంగాలలో యువత ముందుండాలని టిపిసిసి డెలిగేట్ బార్, అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణానికి చెందిన యువకుడు జూకూరి నాగసాయివర్మ ఆధ్వర్యంలో మన చద్దన్నం అల్పాహార సెంటర్ ను స్థానిక నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసినాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ డెలిగేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు పాల్గొని అల్పాహార సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తను ఎన్నుకున్న రంగాల్లో మంచి క్వాలిటీతో ప్రజలకు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించి తను ఎన్నుకున్న మార్గాన్ని కష్ట నష్టాలు ఎదుర్కొంటూ ముందుకు సాగినప్పుడే ఆ రంగంలో సఫలీకృతం అవుతారని అన్నారు. మంచి ఆలోచనతో పాత కాలాన్ని గుర్తుకు వచ్చేలా అల్పాహార సెంటర్ ని ఏర్పాటు చేసిన నాగసాయి వర్మను అభినందించారు. వ్యాపారరంగంలో దినదినం అభివృద్ధి చెంది ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోప్రైటర్ జూకూరి నాగసాయివర్మ, షేక్ హర్షద్, కెవి రత్నం, రాజేష్, ప్రశాంత్, వీరు తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరగబోయే బందుకు సంపూర్ణ మద్దతు కోరుతూ డిప్యూటీ సీఎం కి వినతి పత్రం అందజేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేతలు

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచారి**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఈరోజు ఖమ్మం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచార కలిసి 42% రిజర్వేషన్ కోసం,జాతీయ బీసీ సంక్షేమ సంఘం జరిపే రేపు బందుకు మద్దతు ప్రకటించమని డిప్యూటీ సీఎం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ,మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నలమాస సుగుణ ఖమ్మం టౌను మహిళా అధ్యక్షురాలు గాజుల శ్రీదేవి ఖమ్మం టౌన్ అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య ఉపాధ్యక్షుడు అమృతం మల్లికార్జున్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కూరపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా ఎఫ్ ఎం డి మందుల పంపిణీ కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో ప్రభుత్వము ఉచితంగా ఎఫ్ ఎం డి మందులను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధగోని వెంకటరమణ మాట్లాడుతూ రైతులు పశువులను జాగ్రత్తగా చూసుకోవలెను,లేనియెడల పాల దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతారు అన్నారు.పశువులను ప్రతిరోజు ఉదయము లేవగానే జాగ్రత్తగా చూసినట్లయితే మనకు పశువు గురించి తెలిసిపోతుంది ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే డాక్టర్ని సంప్రదించి సరియైన టైంలో చికిత్స అందించినచో పశువులు ఆరోగ్యంగా ఉంటాయి,రైతులు నష్టపోకుండా ఉంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈతాప రాములు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు శివయ్య మాజీ సర్పంచ్ మొగిలిపాక నరసింహ,పాల సంఘం చైర్మన్ బొక్క రామకృష్ణారెడ్డి,సిబ్బంది గోపాల మిత్రులు స్వామి ఉపేందర్ మనోజ్,రైతులు బొక్క రాఘవరెడ్డి, కొమ్మగాని వెంకటేశం, పోలేపల్లి శ్రీనివాసు, మొగిలిపాక చిన్న తదితరులు పాల్గొన్నారు.





## ఎస్ఆర్ టీ కేఫ్ ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రూరల్ సీఐ రాజు

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** ఖమ్మం రూరల్ మండలం రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్ఆర్ టీ కేఫ్ ని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఖమ్మం రూరల్ సీఐ రాజు రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు.కేఫ్ నిర్వాహకులను అభినందించారు. యువకులు స్వయం ఉపాధితో ఎదగాలని వ్యాపారం దినదిన అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కేఫ్ నిర్వాహకులు నువ్వుల రవికుమార్ కొడికంటి వీరన్న బచ్చు వీరబాబు నల్ల అశోక్ చిత్తలూరి లింగన్న మండల నాయకులు యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి పోలీస్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ

**కోదాడ అక్టోబర్ 17 క్రైమ్ మిర్రర్:** కోదాడ: అనంతగిరి మండల పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఎస్పీ నర్సింహ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ డైరీ ని తనిఖీ చేసి మండల పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు, పిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు. గ్రామ రిజిస్టర్లు, హిస్టరీ షీట్స్, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్, పెండింగ్ కేసు ఫైల్స్, కోర్టు డ్యూటీ విధులను, రిసెప్షన్ విధులు, బ్లూ కోట్ విధులు, పెట్రో కార్ విధులు, కేసుల అంతర్జాల నమోదు, సిసి టిఎన్ఎస్ సిస్టం, సి సి కెమెరాల పని తీరు, సెక్షన్ విధులు, ఎస్ హెచ్ ఓ విధులు, పోలీసు పని విభాగాలు, అమలౌతున్న పని విభాగాలను పరిశీలించారు. అనంతరం శాంతినగర్ గ్రామానికి వెళ్లే రహదారిలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిచేసేలా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని స్థానిక ఎస్సై నవీన్ కుమార్ కు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పోలీసు విధులు, ఫంక్షనల్ వర్టికల్ విభాగాలను సమర్థవంతంగా నిర్వర్తించడం వల్ల పోలీస్ సేవలు వేగంగా ప్రజలకు అందుతాయి అన్నారు. ఫిర్యాదులపై వేగంగా స్పందించి ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని కేసులు పెండింగ్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎస్సై నవీన్ కుమార్ ,సిబ్బంది ఉన్నారు,



# తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మండల అధికారి తహసిల్దార్ కు మండల అధ్యక్షుడు సలిగంజి బిక్షపతి మాదిగ దుబ్బ దానయ్య జిల్లా కో ఇన్చార్జి మాదిగ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీహార్ గవాయి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి దాడి వెనక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వాతంత్ర దర్యాప్తు చేయాలి అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి,వారు డిమాండ్ చేస్తూ అక్టోబర్ 7 న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గబాయ్ బెంచ్ మీద లాయర్ల వాదనాలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డాడు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగారికమైంది,ఈ దాడి ప్రజాస్వామిక పూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది ఈ దాడి సమస్త భారతీయులను దిబ్బంతికి గురిచేసింది దళిత పీడత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగబడ్డారు దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి



వెంటనే అరెస్టు చేయాలి అలాగే దాడికి వెనక ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలి అలాగే ఇలాంటి ఘటనాలు ఉన్నంత న్యాయ వ్యవస్థలో పునరావృత్వం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి ఈ డిమాండ్లను తక్షణమే పరిగణంలోనికి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో పల్లెర్ల సుధాకర్ పల్లెర్ల రామచందర్ మాదిగ జిల్లా నాయకులు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మోత్కూరు శ్రీరాములు మాదిగ ఎదురుగట్ల యాదగిరి బుడగ జంగం నాయకులు ఎల్లంకి బాలయ్య మండల నాయకులు పల్లెర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

జి. సాయిబాబా

**కోదాడ అక్టోబర్ 17 క్రైమ్ మిర్రర్:** కోదాడ: ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి నిరంతరం అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక 1104 యూనియన్ అని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర రథసారథి రాష్ట్ర కార్యదర్శి జి సాయిబాబా అన్నారు, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం జిల్లా యూనియన్ నాయకులు నాదెళ్ల బాలకృష్ణ అధ్యక్షతన శుక్రవారం పట్టణంలో నాదేళ్ల సత్య అనంతలక్ష్మి నివాస గృహములో నిర్వహించారు ముందుగా కోదాడ పట్టణంలో ఎలక్ట్రిసిటీ కార్మికులు నాయకులు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి సాయిబాబా పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ముందుండి అనేక ఉద్యమాలు నిర్వహించి పరిష్కరించి విజయం సాధించినట్లు తెలిపారు కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు అలాగే



1104 యూనియన్ నాయకులు కే వేణు, జిల్లా అధ్యక్షులు నేతకాని వెంకన్న , డి డి ఈ వెంకటకృష్ణ ,నాదేళ్ల బాలకృష్ణ ,యాదగిరి నాయుడు, జి నర్సింహారెడ్డి, వీరేపల్లి మధుసూదన్ రావు ,యూనియన్ సమస్యలపై , కార్మిక హక్కులపై మాట్లాడారు ఈ కార్యక్రమంలో 1104 యూనియన్ నాయకులు కే వెంకటేశ్వర్లు ,ఎన్ వెంకటయ్య, వీ సోమయ్య, సిహెచ్ రవిబాబు ,కే శిరీష, వెంకటనారాయణ ,ఎన్ దయాకర్ రెడ్డి వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు

# సీపీఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: డిఎం శ్రీనివాస్

**కోదాడ, అక్టోబర్ 17 : క్రైమ్ మిర్ర:** కోదాడ: సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో 108 సిబ్బంది ఆధ్వర్యంలో గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం (సీపీఆర్) సందర్భంగా ఆర్టీసీ డిపోలో 108 సిబ్బంది 108 పిఎం సలీం, సూపర్వైజర్ శివరాం ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ప్రతి వంద మరణాల్లో పది మరణాలు ఆకస్మికంగా గుండె పోటుతో మరణిస్తున్నారని ఎవరైనా గుండె సమస్య తో మరణించినట్లయితే గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం (సీపీఆర్) ద్వారా బ్రతికించవచ్చునని తెలిపారు. ఎక్కువగా ఆహార అలవాట్లు, వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం వలన గుండె పోటు వస్తుంది కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ,108 ఈఎంటి నాగేశ్వరరావు, పైలట్ రాంబాబు,

# బిసి జేఏసీ ఇచ్చిన బందును విజయవంతం చేయాలి

**టి.పి.ఎఫ్**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో బీసీల న్యాయమైన 42% రిజర్వేషన్లను నిలిపివేసిన తెలంగాణ హైకోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీసీ సంఘాల జేఏసీ అక్టోబర్ 18 తారీకున ఇచ్చిన బంధును విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నా జనాభా ధమాష ప్రకారం 56% రిజర్వేషన్లు దక్కవలసిన బీసీ ప్రజల హక్కును కోర్టుల ద్వారా అగ్రవర్ణ కులాలు ఆధిపత్య కులాలనాయకులు అడ్డుకుంటున్నారు ఇందులో ఏరాజకీయ పార్టీకి మినహాయింపు లేదు అధికార కాంగ్రెస్ పార్టీ కూడా ఈ విషయంలో ఏకాభిప్రాయంగా ఉన్నట్లు కనబడటం లేదు. అక్టోబర్ 18 న జరగబోయే బందుకు మీడియాను తప్పుదారి పట్టించడానికి కొండ సురేఖ విషయాన్ని రాత్రికి రాత్రి తెరపైకి తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కొండ సురేఖ వర్సెస్ పొంగులేటి, రేవంత్ రెడ్డి వైపు మొత్తం మీడియాను మళ్లించింది మీ రాజకీయ వ్యవహారాలను ప్రజల పోరాటాలను పక్కదారి పట్టించేవిధంగా నడిపిస్తున్నారు అదేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గవర్నర్ వద్ద రిజర్వేషన్లకు సంబంధించిన జీవోలను పెండింగ్లో పెట్టించి బీసీ ప్రజలకు తీరనిఅన్యాయం చేస్తుంది, ఒకవైపు గవర్నర్ ద్వారా మరోవైపు న్యాయస్థానాల ద్వారా కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ హక్కును అడ్డుకుంటూతనబ్రాహ్మణిజాన్ని రుజువు చేసుకుంటుంది ప్రజాస్వామ్యంలో ప్రజలకు దక్కవలసిన హక్కులను కాల రాస్తున్న బ్రాహ్మణుల బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో మేము బీసీ రిజర్వేషన్లకు అనుకూలమని సన్నాయి నొక్కులు నొక్కుతున్న బిజెపి కేంద్ర మంత్రి కిసాన్ రెడ్డి, బండి సంజయ్ లు తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. బిజెపితో రహస్యంగా అంతర్గత సంబంధాలు పెట్టుకున్న బిఆర్ఎస్ గవర్నర్ దగ్గర పెండింగ్లో ఉన్న బిల్లులను ఆమోదింప చేసుకునే విధంగా బిజెపిపై ఒత్తిడి తేవడం లేదు ఈ విధంగా రాజకీయ పార్టీలన్నీ బీసీ వ్యతిరేక పార్టీలు గానే ముద్ర వేసుకున్నాయి ఈ సందర్భంలో బీసీ ప్రజల న్యాయమైన డిమాండును సాధించుకోనికి బీసీ ప్రజలతోపాటు ఏసీ ఎస్టీ ప్రజలు కూడా మద్దతు తెలుపుతూ బందులో పాల్గొని విజయవంతం చేయాలని టీపీఎఫ్ శ్రేణులకు తెలంగాణ ప్రజలకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కావలి యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన



**పరిగి (క్రైమ్ మిర్రర్):** ప్రిన్సిపల్ రూపాయల లక్ష్మి పరిగి నియోజకవర్గం దోమ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శుక్రవారం ప్రిన్సిపల్ రూపా లక్ష్మి ఆధ్వర్యంలో అగ్నిమాపక శాఖ తో అగ్ని ప్రమాదాలు జరిగే కారణాలు వాటి నుండి బయట పడే నివారణ చర్యలను గురించి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సేవ్య నాయక్ మరియు సిబ్బంది విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాలకు వర్గీకరణ నాలుగు రకాలుగా ఉంటాయని వాటి నివారించడానికి వాడే వేరువేరు పద్ధతులను ప్రదర్శించి విద్యార్థులచేత నివారణ సంబంధించిన చర్యలను ప్రదర్శించారు. ప్రిన్సిపల్ రూపా లక్ష్మి మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సులను విద్యార్థుల సద్వినియోగం చేసుకొని మీ పరిసరాలలో జరిగే అగ్నిప్రమాదాల అప్పట్లో తల్లిదండ్రులకు మిత్రులకు తెలియజేసి ప్రమాదాల నివారణకు తమ వంతు పాత్రను పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ పరిగి సిబ్బంది చంద్రమోహన్, పాండురంగం, వెంకటేశం, మొగులయ్య, వెంకటయ్య రాధా, శ్రీవిద్య, రాములు, లక్ష్మయ్య,, మధుసూదన్, శ్రీధర్ కుమార్, సువర్ణ, సానియా సుల్తానా, శ్రీకాంత్, చంద్రశేఖర్ రెడ్డి, బంధ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బందును విజయవంతం చేయాలి

**బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు**

**జినుకల కృష్ణ యాదవ్**



క్రైమ్ మిర్రర్ వలిగొండ:నేడు జరగనున్న రాష్ట్ర బీసీ బంద్ ను విజయవంతం చేయాలని బీసీ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణ యాదవ్ అన్నారు. ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర బందును విజయవంతం చేయడానికిప్రతి ఒక్కరు వ్యాపారస్తులు ప్రజలు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన వడ్డేపల్లి నరసింహ గురువారం నాడు అకస్మాత్తుగా మరణించడంతో ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన 1999 2000 సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి చిన్ననాటి మిత్రులు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు తదనంతరము సీనియర్ పాత్రికేయులు కానోజు శంకరాచారి పది వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి నరసింహ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల శ్రీను, వడ్డగాని సైదులు,వీరమల్ల శ్రీను, ఐతగాని వేణు,మిరియాల మల్లికార్జున్,చేన్నోజు సుందరాచారి,వడ్డేపల్లి నగేష్, కడారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## లయోలా టెక్నో స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలో లయలో టెక్నో స్కూల్ నందు శుక్రవారం నాడు తెలంగాణలోని ప్రసిద్ధ చారిత్రాత్మక కట్టడాలు,పుణ్యక్షేత్రాలు, ప్రాజెక్టులు, ప్రసిద్ధ స్థలాలు,జలపాతాలు, అడవులు వాటి ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల పరికరాలను ఎక్స్బిషన్ లో ప్రదర్శించడం ఎక్సిబిషన్ ఎంఈఓ సైదా నాయక్ ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయంపై సంపూర్ణ పరిజ్ఞానాన్ని ఏర్పరుచుకోవాలని వీటిలో నిష్ణాతులు కావాలని ఆయన అన్నారు అలాగే వివిధ రకాల పరికరాలను తయారుచేసిన విద్యార్థులను ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎన్ ఎఫ్ సుందర్ రాజ్ ప్రిన్సిపాల్ ఎండి జమీరుద్దీన్ డైరెక్టర్లు తీగల కిరణ్ ముహూర్తాల వెంకన్న బెల్లం శ్రావణ్ ఉపాధ్యాయులు మధు,జానకి,లక్ష్మి, ఉష,సలేహా, రాణి,రజిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా దీపావళి పండుగ ను ముందస్తుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు సాంప్రదాయ దుస్తువులలో అలరించారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక అమావాస్య రోజున దీపావళి పండుగను జరుపుకుంటామని, ఈ పండగలో పూర్వకాలం నుండి శాస్త్రీయ విజ్ఞానం దాగుందని తెలియజేశారు. కాలానుగుణంగా దక్షిణ భారతదేశంలో వచ్చే అంటువ్యాధులను రక్షించుకోవడానికి పూర్వకాలంలో పంచ తైలాలను ఉపయోగించి మానవాళికి అంటు వ్యాధులు రాకుండా ఈ పండుగ నివారించేదని , ఇటువంటి శాస్త్రీయ విధానం భారతదేశంలో తప్ప ఇంకా ఏ దేశంలో లేదని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ అలివేల ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు కాలనీకి చెందిన అబీన ఖాణం సుమేరా ముస్కాన్ అనే చిన్నారులకు తల్లిదండ్రుల సమక్షంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు అనంతరం అంగన్వాడి టీచర్ అలివేల మాట్లాడుతూ 7 నెలలు దాటిన చిన్నారులకు తల్లిపాలతో పాటు బాలామృతం అందించాలని సూచించారు పోషకాలతో కూడిన ఆహార అందిస్తే చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు మానసిక శారీరకదలకు దోహదపడుతుందని తెలిపారు తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల ఎదుగుదలకు అవసరమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని అంగన్వాడీ టీచర్ అలివేల చెప్పారు. కార్యక్రమంలో వసీం, శమ, సంధ్య, ఆసియా, చిట్టమ్మ తదితరులు ఉన్నారు.

## శంకర్పల్లి రేవతి హై స్కూల్ లో దీపావళి సంబరాలు

**శంకర్పల్లి: అక్టోబర్ 17:** శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హైస్కూల్ లో శుక్రవారం దీపావళి, ఎల్లో కలర్ డే సంబరాలు కరెస్పాండెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పాఠశాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు దీపావళి పండుగ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ పావని, ప్రిన్సిపల్ విజయ్ శేఖర్, ఇన్చార్జ్ అర్చన, ఉన్నారు.



# ఇన్ఫాయి కళాశాలలో పోలీసుల సంస్కరణ దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శుక్రవారం ఇన్ఫాయి కళాశాలలో పోలీసుల సంస్కరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్కరణ దినోత్సవ సందర్భంగా ఐ సి.ఎఫ్.ఏ ఐ లా స్కూల్ హైదరాబాద్ బిజినెస్ జర్నలిజం క్లబ్ , ఐ నా ఫోటోగ్రఫీ క్లబ్, ద్వారా సంయుక్త రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మోకిలా సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరబాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో రక్త దానం యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.రక్తదానం అనేది ప్రాణాలను కాపాడే మానవాలీకి పూర్తి బలోపేతం చేసే అత్యంత నిస్వార్థ చర్యలో ఒకటి అని ఆయన చెప్పారు క్రమం తప్పకుండా రక్తదానం చేయడంవల్ల శాస్త్ర చికిత్స లేదా ప్రాంతీయ అవసరమైన రోగులకు సహాయపడటమే కాకుండా క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులకు కూడా మద్దతు లభిస్తుందని ఆయన చెప్పారు. పోలీసుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. మొకిల సబ్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు కూడా ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులు ఇటువంటి మానవత ప్రయోజనాల కోసం ముందుకు రావాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫాయ్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ప్రొఫెసర్ రవి, శేఖర్, రాజు ,సమక్షంలో



సత్కరించారు. డాక్టర్ ప్రతాపరెడ్డి డీన్ మరియు డాక్టర్ ఏ అరుణ్ కుమార్ అసిస్టెంట్ డీన్ స్టూడెంట్ ఆక్టివిటీస్ విద్యార్థులు మరియు ఆధ్యాత్మిక సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడాన్ని వారు అభినందించారు. రక్తదానం మరియు సామాజిక అవగాహనను ప్రతిభందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని బిజినెస్ జర్నలిజం క్లబ్ ఫ్యాక్టరీ కోఆర్డినేటర్ డాక్టర్ కస్తూరి పావని మరియు అయిన ఫోటోగ్రఫీ క్లబ్ ఫ్యాక్టరీ కోఆర్డినేటర్ డాక్టర్ కొండేరు రాకేష్ సమన్వయం చేశారు. ఈ శిబిరంలో విద్యార్థులు ఆధ్యాపకులు మరియు సిబ్బంది చురుగ్గా పాల్గొనడం ద్వారా ఒక్క పిన్ రక్తం మూడు ప్రాణాలను కాపాడుతుందని సందేశాన్ని బలోపేతం చేశారు.

# కాంగ్రెస్ గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోంది

**ఆశ్రమ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నరకం చూపిస్తున్నారు: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.**

**పేద విద్యార్థుల బాధలు రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యేకు పట్టవా : ఉప్పల వెంకటేష్**






**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు ఆశ్రమ పాఠశాలలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని గురుకులాలు ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తే చూస్తూ ఊరుకోమని టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను వారు సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు ఇటీవల విద్యార్థులకు వడ్డించిన అన్నంలో పురుగులు వచ్చాయని సమాచారం తెలియడంతో విద్యార్థులు ఏబీవీపీ నాయకులతో కలిసి పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉప్పల వెంకటేష్ పాఠశాలకు వచ్చి విద్యార్థులు సమ్మె చేస్తున్న వర్కర్స్ ను విషయాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో నిరుపేద విద్యార్థులు చదువుకునేందుకు ఎన్నో గురుకులాలు ఆశ్రమ పాఠశాలలో స్థాపించారని తెలిపారు గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఆశ్రమ పాఠశాలలో ఉంటూ విద్యను అభ్యసిస్తుంటారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకులాలో ఆశ్రమ పాఠశాలలో ఉండి చదువుకోవడమే పాపంగా మారిందని ఆరోపించారు కల్వకుర్తి పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు పాములు కీటకాలు ఆశ్రమ పాఠశాలలకు వస్తున్నాయని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నామని విద్యార్థులు తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లు గత కొంతకాలంగా సమ్మెబాట చేపట్టడంతో విద్యార్థులకు భోజనం ఇబ్బందికరంగా మారిందని విద్యార్థినులు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ద్వారా కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పే అవకాశం వచ్చిందని ప్రజలు తెలంగాణ ద్రోహులకు కాకుండా తెలంగాణ పోరాట యోధులకు ఓట్లు వేసి గెలిపించుకోవాలని సూచించారు. గత రెండు రోజులుగా భోజనం చేయకుండా వారి సమస్యను పరిష్కరించాలని, విద్యార్థులు ధర్నా చేస్తుంటే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యాశాఖ తన వద్ద పెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాశ్, పట్టణ అధ్యక్షులు మధు, మాజీ జెడ్పిటిసి నరసింహ, జ్యోతయ్య, సుశీల ధారముని గణేష్, నరేష్ గౌడ్, వంశీ, రమేష్ గౌడ్, గుమ్మకొండ రాజు, వట్టేపు కిషోర్, శేఖర్ గౌడ్, సురేష్ గౌడ్, మేకల శ్రీనివాసులు, వహీద్, ఖాదర్, నూనె శ్రీను తదితరులు ఉన్నారు.

# నేటి బిసి బందుకు పార్టీల కతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలి

**బీజేపీ యువ నాయకులు బోల్గం దివాకర్ గౌడ్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** శనివారం రోజు రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై చేపట్టిన రాష్ట్ర బంద్ కు ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా సహకరించాలని బిజెపి యువ నాయకుడు దివాకర్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. బందులో పల్లె పట్నం బందు జరగాలని ఈ బందులో ఊరు వాడ కదలాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, పెట్రోల్ బంకులు, సినిమా థియేటర్లు, పూర్తిగా రవాణా వ్యవస్థ.. హాస్పిటల్స్, అంబులెన్సు తప్ప మిగతా అన్నిటిని మూసివేసి బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి సహకరించాలని కోరారు. బీసీ రిజర్వేషన్లు సాధించడం ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు కాదని తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి బీసీల భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసమై.. నేటి బంద్ ను విజయవంతం చేద్దాం..

**టిపిసిసి నాయకులు బట్టు జగన్**



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తుంది. కొంతమంది కోర్టుకు వెళ్లి అడ్డుకోవడం, కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్ష బిఆర్ఎస్ నుంచి సహకారం లేకపోవడం తదితర పరిణామాలతో.. 42 శాతం రిజర్వేషన్ల విషయం లో ఇక క్షేత్రస్థాయి నుంచి, ప్రజల మమేకం తో పోరాటానికి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ సాధ్యం కాదు అనే పరిస్థితులు ఏర్పడ్డాయి. బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18న చేపట్టిన రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపింది. ఈ బంద్ లో ప్రజలందరూ భాగస్వామం కావాలని కోరుకుంటున్నాను. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని.. శాంతియుతంగా మన నిరసనను తెలియజేయాలని కోరారు.

# అంత్యోదయ సిద్ధాంతంతో ఏకీభవించిన నక్సల్స్

**అందుకే జనజీవన స్రవంతిలో కలుస్తున్నారు..**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**




**పెగడపల్లి:** బూజుపట్టిన మావో సిద్ధాంతాలను వదిలి పెట్టి భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతం అయిన అంత్యోదయ ఏకాత్మ మానవతావాదం అనే సిద్ధాంతం పట్ల ఆకర్షితులు అయ్యి నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని ఇప్పటికైనా తుపాకీ గొట్టంతో రాజ్యాధికారం సాధ్యం కాదని ప్రజాస్వామ్య పద్ధతిలోనే రాజ్యాధికారం సాధ్యం అని ఆలోచించుకొని తుపాకులు వదిలి రాజ్యాంగాన్ని చేతపట్టి తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల కోసం పోరాడుతామని ప్రకటించడం శుభపరిణామం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 65 ఏళ్ల దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి స్వతంత్ర ఫలాలు అందజేయడంలో వైఫల్యం చెందడం నక్సలైట్ సిద్ధాంతం మా సిద్ధాంతం ఒక్కటేనని నక్సల్స్ మాకు సోదరులేనని ప్రకటించిన బిఆరెస్ సిద్ధాంతాలు నచ్చకనే నరేంద్ర మోదీ నాయకత్వం పట్ల ఆకర్షితులు అయ్యి వామపక్ష భావజాలం ఉన్న దేశాలు సైతం భారతదేశంతో సత్సంబంధాలు ఏర్పరచుకుంటుంటే నక్సల్స్ సైతం ఆలోచించారని అన్నారు. కాంగ్రెస్ 65 ఏళ్ల పాలనలో గిరిజన గ్రామాలకు గ్రామాలకు ఆదివాసి తండాలకు కనీస సౌకర్యాలు కల్పించలేదని మోదీ ప్రభుత్వం ఏర్పడ్డాకనే భారతదేశంలోని 18 వేల ఆదివాసి తండాలకు గిరిజన గ్రామాలకు మౌళిక సదుపాయాలు అయిన రోడ్లు, రవాణా, విద్యుత్, తాగునీరు, సాగునీటి సరఫరా మొదలైనవి ఏర్పాటు చేశారన్న విషయం మావోయిస్టులు గ్రహించి ప్రజాస్వామ్యం రాజ్యాంగం మీద నమ్మకం ఏర్పడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని అన్నారు. కానీ నేడు రాజ్యాంగాన్ని చేతబూని రాజ్యాంగం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారానికి మావోయిస్టుల లొంగుబాటు చెంపపెట్టు లాంటిదని అన్నారు.

# కోమటిరెడ్డి సహకారంతో రోడ్డు మరమత్తులు



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామం నుండి తానేదార్ పల్లి గ్రామానికి వెళ్లే వ్యవసాయ రోడ్డును, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నంనేని రవీందర్ రావు దగ్గరుండి మరమ్మత్తు పనులను చేయిస్తున్నారు. రాంరెడ్డిపల్లి, తానేదార్ పల్లి గ్రామాల రైతుల పొలాలను కలుపుకొని ఉండే ఈ రోడ్డు, తీవ్రంగా దెబ్బ తినడంతో వ్యవసాయ పనుల కోసం వాడే, యంత్రాలకు, మోటార్ సైకిల్లకు, బాటసారులకు ఇబ్బందిగా మారింది. ప్రజల కోరిక మేరకు ఆ రోడ్డుపై మొరం మట్టి పోయించి, చదును చేసి దృఢంగా ఉండేలా పనులు చేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల రైతులకు ఇబ్బంది లేకుండా పోతుంది. సమస్యను గుర్తించి సహకారం చేస్తున్న, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, పనులు చేయిస్తున్న రవీందర్ రావుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# బిసి రిజర్వేషన్ కొరకు జరిగే బంద్ ని విజయవంతం చేయండి

**టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు**



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతము రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు శాసన సభలో బిల్లు ప్రవేశపెట్టి గవర్నర్ కీ ఆమోదము కోసం పంపినా ఆమోదించకపోవడం న్యాయస్థానాలలో కూడా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోరాటం చేయడం బిసిలందరికి తెలుసు కేంద్ర ప్రభుత్వం బిసిలకు రిజర్వేషన్ కల్పించడంలో రాజ్యాంగములోని (9)వ షెడ్యూలును బూచీగా చూపిస్తూ రిజర్వేషన్ అడ్డుకుంటున్నది. ఆ పార్టీ రాష్ట్రంలో బిసిల బిల్లుకు ఆమోదము తెలిపి కేంద్రంలో అడ్డుకొంటున్నదని బిజెపి వక్ర బుద్ధిని బిసిలు గమనించాలని గతములో తమిళనాడులో జయలలిత ప్రభుత్వం రిజర్వేషన్ పెంపుదలకు ఆందోళన చేసినప్పుడు నాడు ప్రధానమంత్రిగా ఉన్నా దక్షిణ భారతీయుడు పివి.నర్సింహారావు (9)వ షెడ్యూలులో చేర్చి రిజర్వేషన్ పెంచి వారి డిమాండ్ అమలు చేశారని కాని నేటి బిజెపి ప్రభుత్వం బిసిల హక్కులను కాలరాసేవిధంగా బిల్లును అడ్డుకొంటున్నదని ఈ చర్యను నిరసిస్తూ రాష్ట్రములోని అధికార పార్టీతో సహా అన్ని పార్టీలమద్దతు ఇస్తున్నందున బిజెపికి రేపటి బంద్ కనువిప్పు కలగాలని బిసిలు బడుగు జీవులందరు సంపూర్ణముగా మద్దతు తెలిపి బంద్ ని విజయవంతం చేయాలని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు పిలుపునిచ్చారు.తెలంగాణ జనసమితి పార్టీ ప్రొ.కోదండరాం నాయకత్వంలో 42 శాతము బిసి బిల్లును అమలుకు కేంద్రముపై వత్తి తెచ్చే విధంగా అందరి కంటే ముందే నిర్ణయం తీసుకోవడం జరిగినదని ఈ డిమాండ్ అమలు కోసం తెలంగాణ జనసమితి శక్తి వంచన లేకుండా సంపూర్ణ బంద్కు సహకరించాల్సిందిగా ఉమ్మడి జిల్లా పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తూ ఈ రోజు ఖమ్మంలో రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ అజీమ్ అధ్యక్షతన పార్టీ శ్రేణులు సమావేశమై బంద్ ని జయప్రదం చేసేందుకు తీర్మానించనైనది.ఈ కార్యక్రమములో జిల్లా పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి భట్టు రాజేందర్ నాయక్ నగర నాయకులు గద్దం వెంకటరెడ్డి షాకిర్ తిరుపతి గురువయ్య రాము నాగరాజు దొరయ్య సోందు బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి


**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి**



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** మండలంలోని పసునూరు, ముష్టిపల్లి, గట్ల మల్లేపల్లి, మెల్లవాయి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి పేర్కొన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతుల ధాన్యం వద్ద కొనుగోలు నాంపల్లి, పెద్దాపురం, చిట్టెంపహాడ్ లలో ఏర్పాటుచేసిన కేంద్రాలకు తమ ధాన్యం కొనుగోలు చేయడానికి చాలా దూర ప్రయాణం కావడంతో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయని, గట్ల మల్లేపల్లి, మెల్లవాయి ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతులు నేరుగా రైస్ మిల్లులకు ధాన్యం ఇచ్చే పరిస్థితి ఏర్పడి, మధ్య దళారుల చేతులలో దోపిడికి గురవుతున్నామని అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి పంట నేలపాలై ఇబ్బందులు పడుతున్నామని, కనీసం ధాన్యం కొనుగోలు చేసుకోవడానికి అయినా కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వలిగొండ, మాందాపురం, నాతాళ్ళ గూడెం, అక్కంపల్లి గ్రామాల్లో శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటించారు, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులందరూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, దళారులకు విక్రయించి మోసాలకు గురి కావద్దని ఆయన తెలిపారు.రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు కలగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్యా బీమా నాయక్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి,మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,కంకల కిష్టయ్య, ఎంపీడీవో జలంధర్,తాసిల్దార్ దశరథ,నాయకులు బత్తిని లింగయ్య,సహదేవ్,బోళ్ల శ్రీనివాస్,కొండూరు భాస్కర్,మండల యూత్ అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్, నాగేష్,సయ్యద్,వరుణ్, తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా మస్జీదులలో బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రచారం


**బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



**బాలానగర్, అక్టోబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ముస్లిం సోదరులు పుణ్య ప్రార్థనల సందర్భంగా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ నాయకులు మహమ్మద్ ఖాజా, దేవులపల్లి కృష్ణమూర్తి మరియు స్థానిక ఎర్రగడ్డ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మస్జీదులను సందర్శించి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హిందూ, ముస్లిం తేడా లేకుండా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. అలాగే స్థానిక ముస్లిం మతపెద్దలు, ప్రజలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి సాధించిందని, రాబోయే ఉపఎన్నికలో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తామని తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకుల జన్మదిన వేడుకలు








**శుభాకాంక్షలు తెలియజేసిన బండి రమేష్....**

**కూకట్ పల్లి అక్టోబర్ 17(క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి కాంగ్రెస్ సీనియర్ యువ నాయకులు శివ చౌదరి, ఓబీసీ సెల్ చైర్మన్ నరేష్ కుమార్, అడ్వకేట్ రఘుపతి రెడ్డి, సోనూ లు వారి జన్మదినం సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ వారికి శాలువాలుతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం నాయకులు ఎప్పటికీ ప్రజలలో ఉండాలని సూచించారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజలలో గుర్తింపు తెచ్చుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందును జయప్రదం చేయండి..

**రాష్ట్ర ఓ బి సి నాయకులు గూడా ఐలయ్య**




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17 (క్రైమ్ మిర్రర్):** నేడు రాష్ట్రవ్యాప్తంగా బీసీల ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని రాష్ట్ర ఓబిసి నాయకులు గూడ ఐలయ్య అన్నారు. శుక్రవారం సూరారం లోని అంబేద్కర్ భవన్ లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ప్రజాసంఘాల సమావేశం దళిత సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి హనుమకొండ ప్రేమ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఐలయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడమే లక్ష్యంగా బీసీ సంఘం నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదాల అరుణ్ బాబు, అఖిలభారత దళిత సేన అధ్యక్షులు జేమ్స్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఎం జనార్ధన్, ఆర్ సిద్ధయ్య, దళిత సంక్షేమ సంఘం నాయకులు భూదాల ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు:పిట్లం ఎస్సై వెంకట్రావు



**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రం మరియు పరిసర గ్రామాల రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పిట్లం ఎస్సై వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రోడ్లపై ఒకవైపు రైతులు ధాన్యం ఆరబోయడం వల్ల ఎదురెదురుగా వాహనాలు ఢీకొనే ప్రమాదం ఉందని,అలాంటి సంఘటనలు జరగకుండా ఉండడానికి ధాన్యాన్ని రోడ్లపై ఆరవేయకూడదని తెలిపారు. ఇంతకుముందు వరి ధాన్యం కుప్పలు ఢీకొని చాలామంది ద్విచక్ర వాహనదారులు మరణించారని అన్నారు.కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నామని,ధాన్యం కుప్పలు రోడ్లపై ధాన్యం ఆరబోసిన రైతులపై కఠిన చర్యలు తీసుకొని,క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని లింగంపల్లిలో సెయింట్ మేరీ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి వైద్యులు డాక్టరు సమీ బృందం రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి, మందులను అందించారు. 100 మందికి రోగులకు రక్త పరీక్షలు చేశారు. అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేసి, ఆపరేషన్ అవసరం ఉన్న వారిని గుర్తించి చికిత్స చేయించటం జరుగుతుందని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో సిస్టర్ విజయ, ఫాదర్ అలెగ్జాండర్, మేరీ,సిఎస్ఏ సంస్థ నుండి లత,రమ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందును విజయవంతం చేయండి.. పర్వత సతీష్ కుమార్



**కూకట్ పల్లి అక్టోబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** వెనుకబడిన తరగతుల 42% రిజర్వేషన్లను వెంటనే అమలుపరచాలని కోరుతూ నేడు బీసీ సంఘాలు ఇచ్చిన బందు పిలుపును విజయవంతం చేయాలని హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పర్వత సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. బీసీ సంఘాలు ఇచ్చిన బందును విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు . బీసీల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలని సూచించారు. అన్ని బీసీ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సత్తాను నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.